క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని 33/11 కేవీ ఉప విద్యుత్ ఉపకేంద్రంలో ఆదివారం మరమ్మతులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ మహమద్ రఫీ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కమిటీ ఏర్పాటు

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్‌లో మత్స్య సహకార సంఘం కమిటీని శనివారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా నరసింహులు, ఉపాధ్యక్షుడిగా నరసింహ, ప్రధాన కార్యదర్శిగా వెంకటప్ప, సభ్యులుగా తిరుమలేష్, చంద్రప్ప, గోవిందు, రాజప్ప తదితరులను ఎన్నుకున్నారు.

నేడు కుంగ్ ఫూ చాంపియన్‌షిప్

ధన్వాడ: మండల కేంద్రంలో ఆదివారం కుంగ్ ఫూ కామన్ జిల్లా చాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నట్లు మాస్టర్ గానీశ్రీనివాస్‌లు శనివారం తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.

కరపత్రాల పంపిణీ

నారాయణపేట టౌన్ : ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు శనివారం నియోజక వర్గ కో–ఆర్డినేటర్ వినయమిత్ర యాదవ్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. సభ్యులు భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన కార్యక్రమంలో పట్టణంలోని 6, 9, 14, 19 వార్డులలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, శివకుమార్, ధన్వాడ మండల నాయకులు రహీం, ఆవుటి వీరన్న, బలిజ వీరన్న, గోపి, బాలాజీయాదవ్, కిష్టప్ప, బసప్పస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పాదయాత్ర



కోస్గి: మండంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర కొనసాగిస్తున్నారు. శనివారం లోదిపూర్, కొత్తపల్లి గ్రామాల్లో యాత్ర కొనసాగింది. మండల పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ యాత్రలో పాల్గొన్న నాయకులు ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను వివరించారు. మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

మరికల్: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు 4వ తరగతి చదివే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అనురాధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ గడువును మరోసారి ఈ నెల 20 వరకు గడువు పొడిగించారని పేర్కొన్నారు.
మద్దూరు: గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు గడువును ప్రభుత్వం ఈ నెల 20 వరకు పొడిగించినట్లు ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భారతి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇరువర్గాల బైండోవర్

మాగనూర్: మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని ఇరువర్గాలకు చెందిన కొందరు వ్యక్తులను స్థానిక ఇన్‌చార్జ్ తహసీల్దార్ అమీర్ ఎదుట బైండోవర్ చేసినట్లు మాగనూర్ ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని రెండు వర్గాల వారు గతంలో ఒక సీసీ రోడ్డు నిర్మాణం విషయంలో పాతకక్షలు మనసులో పెట్టుకొని రెండు రోజులుగా గ్రామంలో ఒకరిపై ఒకరు భౌతిక దాడులకు పాల్పడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని అన్నారు. దీంతో ఇరువర్గాలపై మాగనూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు. అనంతరం సత్ప్రవర్తన కోసం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు

మరికల్: మండలంలోని కన్మనూర్ పరిధిలోని వ్యవసాయ మోటార్లకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తరచుగా కాలిపోతుండడంతో నీరు సరిగా అందక వరినాట్లు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కన్మనూర్ వ్యవసాయ మోటార్లకు ఎక్లాస్‌పూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అవుతుందని, పంట కర్రదశలో ఉన్నందున మోటార్లు అన్నీ ఒకేసారి ఆన్ చేయడంతో లోవోల్టేజీతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి 5 మోటార్లకు ఒక 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయాలని కోరుతున్నారు.



ప్రజా సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

కృష్ణా: ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. వాటిని గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు. మండలంలోని హిందూపూర్ శివారులోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా సమస్యలను కార్యకర్తలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ నెల 20న ఊట్కూర్, 24న ఆత్మకూర్, 25న మక్తల్, 26న మాగనూర్, 27న నర్వ, 28న అమరచింతలో సమ్మేళనం ఉంటుందని వివరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషిచేస్తానని వివరించారు. చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలను నెరవేర్చుటకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే కృష్ణా మండలంలో సాగునీరు ,తాగునీరు, అంతర్గత రహదారులు తదితర కార్యక్రమాలను చేపట్టామన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజప్పగౌడ, ఎంపీపీ పూర్ణిమ పాటీల్, జెడ్పీటీసీ సభ్యురాలు అంజనమ్మ పాటీల్, వైస్ ఎంపీపీ ఈశ్వరప్పగౌడ, బీఆర్ఎస్ నాయకులు అంబ్రేష్, శివప్ప, మోనేష్, శివరాజ్ పాటీల్, రాము, వెంకటేష్, అశోక్‌గౌడ్, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజలో పాల్గొన్న నాయకులు

నర్వ: మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రాం విగ్రహ ఏర్పాటుకు శనివారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భూమిపూజను స్థానిక సర్పంచ్ పెద్దింటి సంధ్య, ఎంపీపీ జయరాములుశెట్టి, వైస్ ఎంపీపీ వీణావతి చేపట్టారు. అనంతరం అన్ని పార్టీల నాయకులు పాల్గొని భూమిపూజలో టెంకాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య, వివిధ పార్టీల నాయకులు కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, దండు అయ్యప్ప, డాక్టర్ కృష్ణయ్య, పెద్దింటి ఆంజనేయులు, పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, చెన్నయ్యసాగర్, శరణప్ప, డా. వెంకటేశ్వర్‌రావు, హన్మంతురెడ్డి, వెంకటయ్య, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలకు కనీసం వేతనం అందివ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నారాయణపేట టౌన్ : మహిళా సంఘాల నిర్వహణకు సహకరిస్తున్న వీవోఏలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన టోకెన్ సమ్మె కొనసాగుతోంది. జిల్లా కేంద్రంలో శనివారం సమ్మె శిబిరంలో సీఐటీయూ జిల్లా నాయకులు వెంకట్రామిరెడ్డి మాట్లాడారు. వీవోఏలకు జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు భీమేష్, శ్రీనివాస్ తదితరులతో కలిసి తహసీల్దార్ దానయ్యకు వినతి పత్రం అందజేశారు.

విద్యార్థుల హాజరు తప్పనిసరి



కొల్లూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



గుండుమాల్‌లో..

నారాయణపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన ప్రగతి నివేదికను తెలియజేయడానికి రూపొందించిన పేరెంట్ – టీచర్ మీటింగ్ కార్యక్రమం పేటలో నామమాత్రంగా కొనసాగుతోంది. చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు పేరెంట్స్‌ను పాఠశాల వరకు తీసుకుని వచ్చే విషయంలో పూర్తిగా విఫలం అవుతున్నారు. వాస్తవానికి ఒంటిపూట బడుల కారణంగా ఉదయం 7.30గంటల నుంచి కార్యక్రమం నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు ఇచ్చినా.. ఆ సమయానికి చాలా చోట్ల పాఠశాల తలుపులు సైతం తెరవని పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు.
మాగనూర్: మండలంలోని ఆయా పాఠశాలల్లో శనివారం పేరెంట్స్– టీచర్స్ సమావేశం నిర్వహించారు. విద్యార్థులు హాజరు, ప్రగతి గురించి ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు బడికి సరిగ్గా రాకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను క్రమం తప్పకుండా బడికి పంపించాలన్నారు. అనంతరం తల్లిదండ్రులు, అధికారులు మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత పాటించాలన్నారు.
ఊట్కూరు: మండలంలోని నిడుగుర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్నం నిర్వహించిన బాలసభ ఆకట్టుకుంది. పేరెంట్స్ మీటింగ్ అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు వివిధ అంశాలపై ప్రదర్శనలు చేశారు. హెచ్ఎం లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి జగన్‌మోహన్, ఎస్ఎంసీ చైర్మన్ మగ్దూల్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.
కోస్గి: విద్యా శాఖ ఆదేశాల మేరకు శనివారం కోస్గి, గుండుమాల్ మండలాల పరిధిలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు–తల్లిదండ్రుల సమావేశాలు, బాలల సభలు ఏర్పాటు చేశారు. హెచ్ఎంలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.
ధన్వాడ: మండల కేంద్రంలోని సంతబజార్ ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లితండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బాల్‌రాజు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న కిరణ్

మక్తల్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వెంటనే ఏరియర్స్‌ను చెల్లించాలని జిల్లా ఇఫ్టూ అధ్యక్షుడు కిరణ్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికులు ఈశ్వరయ్య, గంగన్న, కృష్ణయ్య, రామలింగం, వెంకటేష్, నర్సిములు, మారెప్ప, బండారి మహేష్, బాబు, ఆంజనేయులు బాబు పాల్గొన్నారు.

కోకన్వీనర్‌గా ఉమేష్

ధన్వాడ: మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ ఉమేష్‌కుమార్‌ను బీజేపీ పాలమూరు పార్లమెంట్ మీడియా కోకన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని, అదేవిధంగా తన నియామకంపై జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ ప్రవీణ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఆకట్టుకున్న ప్రీస్కూల్ మేళా



ధన్వాడలో మేళాలో పాల్గొన్న చిన్నారులు



మాద్వార్‌లో..

మక్తల్: మాద్వార్‌లో అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం ప్రీస్కూల్ మేళా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి సరోజిని, సూపర్‌వైజర్ మహేశ్వరి, సర్పంచ్ లక్ష్మమ్మ పాల్గొన్నారు.
ఊట్కూరు: మండలంలోని అమీన్‌పూర్, ఎడివెల్లి గ్రామాలలో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్ శిరీష అంగన్ వాడీ టీచర్‌లు చంద్రకళ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.
దామరగిద్ద: మండలంలోని గడిమున్కన్‌పల్లి అంగన్‌వాడి కేంద్రాల్లో జరిగిన వేడుకల్లో సర్పంచ్ సుభాష్, ఎంపీటీసీ లక్ష్మి, సూపర్‌వైజర్ రూప, యూపీఎస్ హెచ్ఎం మాణిక్‌రావ్, ప్రథమ్ సూపర్‌వైజర్ కవిత, అంగన్‌వాడీ టీచర్లు గోవిందమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.
ధన్వాడ: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం ప్రీస్కూర్ మేళా నిర్వాహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేషాధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడారు. పలు సూచనలు చేశారు. ఎంపీటీసీ మాధవి, సీడీపీఓ శ్రీలత, సూపర్‌వైజర్ వెంకటకమలదేవి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బాలసభ



నారాయణపేట రూరల్ : మండలంలోని జాజాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన బాలసభ ఎంతో అలరించింది. చిన్నారులు పలు అంశాలపై ఉపన్యాసం, కవితలు చెప్పారు. అదేవిధంగా వివిధ దేశభక్తి, దైవభక్తికి పాటలపై చేసిన నృత్యాలు ఎంతో అలరించాయి. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, టీచర్లు భానుప్రకాష్, మాధవి, శోభారాణి, నిర్మల, సురేఖ, శిరీష, కృష్ణవేణి, లక్ష్మణ్, వెంకటేష్, మాణిక్యప్ప పాల్గొన్నారు.
ధన్వాడ: మండలంలోని తోలగుట్టతండాలో శనివారం విద్యార్థులతో బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లితండ్రులకు వారి పిల్లలు ఎలా చదువుతున్నారో చూయించారు. విద్యార్థులు సామర్థ్యాలు మెరుగయ్యేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఉపాధ్యాయుడు తులసీరామ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ హనుమంతు, అంగన్‌వాడీ కార్యకర్త ఛాయా, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు

కులధ్రువీకరణ పత్రాలు అందించాలని ధర్నా



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నర్వ: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మాదాసీ, మాదారి కురువలకు ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు అందించే వరకు పోరాటం చేస్తామని సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీనువాసులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధ్రువీకరణ పత్రాల జారీ విషయంపై జాతీయ ఎస్సీ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి, పాలమూరు జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారీచేసినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఉమ్మడి జిల్లాలోని రెండు గ్రామాల్లో ప్రత్యేకంగా సర్వే నిర్వహించి ఇచ్చిన నివేదిక ప్రకారం పత్రాలు జారీచేయడం లేదన్నారు. అమరచింత సభలో రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు ఇచ్చిన హామీని గుర్తు చేశారు. తహసీల్దార్ దయాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. నాయకులు శ్రీనువాసులు, జిల్లా గొర్రెల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు తదితరులున్నారు.

20 నుంచి సోషల్‌ఆడిట్

నారాయణపేట రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి తనిఖీలు ఈ నెల 20 నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాజు తెలిపారు. మొదటి విడతలో 20న వందర్‌గుట్టతండా, బొమ్మన్‌పాడు, అప్పక్‌పల్లి, పిల్లిగుండ్లతండా, అంత్వార్, 21న బోయిన్‌పల్లి, మీదితండా, తిర్మలాపూర్, జాజా పూర్, ఊటకుంటతండా, బోయిన్‌పల్లితండా, జలాల్‌పూర్, మేకహన్మాన్‌తండాలో కార్యక్రమం ఉంటుందన్నారు. రెండో విడతలో 28న కొల్లంపల్లి, శేర్నపల్లి, అమ్మిరెడ్డిపల్లి, ఎక్లాస్‌పూర్, కోటకొండ, అభంగాపూర్, సింగారం, శ్యాసన్‌పల్లి, బండగొండ, పేరపళ్ల, లింగంపల్లి, బైరంకొండ, అప్పిరెడ్డిపల్లి గ్రామా ల్లో ఉంటుందన్నారు. 29న ఎంపీడీఓ కార్యాలయం దగ్గర బహిరంగసభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

శిథిలావస్థలో గ్రంథాలయాలు



శిథిలావస్థలో గ్రంథాలయ భవనం

మరికల్: మండలంలో గ్రంథాలయాల నిర్వహణ గాడి తప్పుతోంది. పలు చోట్లు ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన గ్రంథాలయాలు ఇప్పటికీ పాతభవనాల్లోనే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆ భవనాలు శిథిలావస్థకు చేరినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పలుచోట్ల భవనాల పైకప్పులు పెచ్చులుడాయి. దీంతో ఆయా గ్రంథాలయాల దగ్గరకు వచ్చే పాఠకులు, ఉద్యోగార్థులు అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా పలుచోట్ల కనీస సౌకర్యాలు కరువయ్యాయని వాపోతున్నారు. నూతన భవనాల నిర్మాణానికి ఎవరూ చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. విషయంపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని గ్రంథాలయం పరిస్థితి దారుణంగా ఉందని చెబుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా చొరవ తీసుకోవాలని, నూతన భవనం నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అంటున్నారు.

అభివృద్ధి పనులపై సమావేశం



సమావేశంలో పాల్గొన్న ఎంపీటీసీలు

నర్వ: మండలంలోని ఎంపీటీసీలతో గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శనివారం మండల పరిషత్‌లోని ఎంపీపీ చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ జయరాములుశెట్టి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన పనుల గురించి ఎంపీటీసీలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అందుకోసం అవసరమైన నిధులు వినియోగంపై ఎంపీడీఓతో చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రమేష్‌కుమార్, వైస్ ఎంపీపీ వీణావతి, ఎంపీటీసీలు రాధమ్మ, చంద్రకళ, నీరజ్, శ్యాంలాల్. సుధాకర్‌రెడ్డి, నాయకులు కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, డా.శంకర్, విజయ్ తదితరులున్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న వార్డు మెంబర్లు

మాగనూర్: మండల కేంద్రంలోని 11వ వార్డు హౌసింగ్‌బోర్డు(పుకాట్ నగర్) కాలనీకి వెళ్లే దారిని కొందరు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టారని వార్డు మెంబర్లు ఆరోపించారు. ఈ మేరకు నిర్మాణాలను తొలగించాలని శనివారం ఎంపీఓ జైపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలోనే నిర్మాణం చేపట్టొద్దని తెలిపినా పట్టించుకోకుండా నిర్మాణం చేశారన్నారు. అనేక సార్లు ఆపినా నిర్మాణం పూర్తి చేసి అడిగేందుకు వెళ్లిన పంచాయతీ వారితో దురుసుగా వ్యవహరించారని చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు దండు ఆనంద్, వాకిటి రాజు, సాయిబన్న, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు ఆపాలి



నాయకులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ శ్యాంసుందర్

మద్దూరు: మండలంలోని పలు గ్రామాల్లో దళితుల భూములనే లక్ష్యంగా చేసుకొని కొందరు నోటీసులు ఇవ్వకుండా సర్వే చేస్తున్నారని ఆరోపిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం పాతబస్టాండ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. తాలుకా అధ్యక్షుడు ప్రభుదాస్ మాట్లాడుతూ మండలంలో దళితులపై జరుగుతున్న దాడులను ఆపాలని డిమాండ్‌చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న ఎస్‌ఐ శ్యాంసుందర్ అక్కడి చేరుకొని వారిని సముదాయించి విరమింపజేశారు. దళిత సంఘాల నాయకులు హన్మప్ప, శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

బండారు ఉత్సవాలు ప్రారంభం



పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

నారాయణపేట రూరల్ : మండలంలోని సింగారంలో బీరప్ప బండారు ఉత్సవాలు శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. యానగుంది బీరప్ప, సింగారం బీరప్ప స్వాముల జోడు పల్లకీ సేవా పురవీధుల గుండా కనులపండువగా సాగింది. దారిపొడువున మహిళలు నీళ్లు పోస్తూ, హారతితో స్వాగతం పలికారు. వాగుతీరంలో గంగాస్నానం అనంతరం ఆలయానికి భక్తి శ్రద్ధలతో పల్లకీని ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధప్ప, మల్లప్ప, హన్మంతు, సిద్రామప్ప, నర్సప్ప, బాలప్ప పాల్గొన్నారు.

మరమ్మతుకు నోచుకోని మురహర్‌దొడ్డి రోడ్డు



మురహర్‌దొడ్డి రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నిలిచిన నీరు

కృష్ణా: మండలంలోని మురహర్‌దొడ్డి గ్రామ బీటీ రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు వచ్చినపుడు ఈ గుంతల్లో నీరు నిండి కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. దీంతో రోడ్డు వెంబడి ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. టై రోడ్డు నుంచి మురహర్‌దొడ్డి వరకు ఉన్న ఈ బీటీ రోడ్డు మరమ్మతుకు గాను గత సంవత్సరమే ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని గ్రామస్తులు అంటున్నారు. అయినా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు చేయడం లేదని పేర్కొంటున్నారు. రోడ్డుపై ఏర్పడ్డ గుంతల్లో నీళ్లు నిలవడం మూలంగా ద్విచక్రవాహనాలు వెళ్లలేకపోతున్నాయని అన్నారు. అంతేకాకుండా మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులు దాదాపు ఇలా ఉన్నాయని అంటున్నారు. తరచు ఈ దారుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రాణాలు పోతున్న ఘటనలు జరిగాయని చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారుల్లో చలనం రావడం లేదని విమర్శిస్తున్నారు. ఈ విషయంలో అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

నిందితులను శిక్షించాలి

మరికల్: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి కారణమైన అక్రమార్కులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని బీసీ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వాపోయారు. బాధ్యులు ఎంతటి వారైనా విడిచిపెట్టరాదన్నారు. దొడ్డి దారిన పరీక్షలు రాసి ఫలితం పొందిన వారి ఉద్యోగాలు కూడా తొలగించాలన్నారు.